జులై 2012 సంపుటి 5, సంచిక 4

శ్రీ రామ చంద్ర మిషన్®

India ECHOES
ONE WORLD ONE HUMANITY




# మాస్టర్స్ రిపోర్ట్

## చెన్నై లో మాస్టర్

అభ్యాసీలతో చర్చిస్తూ మాస్టర్ ఇలా అన్నారు, "అభ్యాసీల్లో భయాన్ని తీసివేస్తూ అదే సమయంలో ఒక విధమైన అత్యవసర స్థితిని కలుగజేయడమే మన పని. సాధారణంగా అత్యవసరంగా చేయవలసిన పనితోపాటే భయం ఉంటుంది. కాని మనం సహజ మార్గంలో చేయవలసినది, అత్యవసరంగా చేయవలసినది అనే భావాన్ని పెంపొందిస్తూనే, భయాన్ని తీసివేయగలగాలి."

## నూతన సంవత్సర పండుగలు

ఏప్రిల్ 13న తమిళసంవత్సరాది నాడు మాస్టరు సత్సంగ్ నిర్వహించారు. ప్రతివారిదృష్టి తమప్రియమైన మాస్టరు మీదే కేంద్రీకృతమై ఉంది. మాస్టరుతో వ్యక్తిగతమైన అంతర్గత సంబంధాన్ని అందరూ అనుభవించగలిగారు. మాస్టరు ఒక వివాహాన్ని జరిపించారు. ఆయన ఎంతో అలసిపోయి ఉన్నప్పటికీ కాటేజీకి తనను అభినందించడానికి వచ్చిన అభ్యాసీలను కలిసారు.

ఏప్రిల్ 14 శనివారం 'విషు' కేరళ వారికి సంవత్సరాది, 150 మంది అభ్యాసీలు మాస్టరుతో గడపడానికి కేరళ నుండి వచ్చారు. సాయంత్రం మాస్టరు కాటేజీ బయట కూర్చుండగా ఆయనదగ్గరకు 10 మంది వంతున బ్యాచీలుగా వచ్చారు. ఆయన అందరిపైనా వ్యక్తిగతంగా శ్రద్ధచూపి పని చేసుకోవడనికి లోపలికి వెళ్ళారు. చాలమంది అభ్యాసీలు తమను మాస్టర్ చూసినందుకు ఆనందించారు.

## ఆయన సమయాన్ని ఆయనకు వదలడం

ఏప్రిల్ 16 సోమవారం నాడు మాస్టరు సిట్టింగ్ ఇచ్చి మొరాకో నుండి వచ్చిన ఐదుగురు అభ్యాసీలతో మాట్లాడారు. అభ్యాసీలందరూ అశ్రునయనాలతో ఉన్నారు. ఒక సోదరి మాస్టరుతో తన ప్రియమైనవారిని పోగొట్టుకున్న విషయం చెప్పారు, దానికి మాస్టరు "మనం ఇటువంటి వాటన్నిటినీ అధిగమించడానికి మన హృదయాన్ని విశాలంచేసుకోవాలి, చూడండి ఎంత మంది (అభ్యాసీలు) వచ్చిపోతున్నారో, వాళ్ళందరికీ మాస్టర్ హృదయంలో చోటు ఉంటుంది. మనం కొంతమందినే ప్రేమిస్తే వారిని కోల్పోయినప్పుడు నష్టపోయినట్లనిపిస్తుంది. కాని హృదయం తెరచి అందరినీ ప్రేమిస్తే వెలితి అంటూ ఏదీ ఉండదు" అన్నారు.


కాటేజీలో చాలమంది ఉంటున్నారని వాళ్ళెప్పుడూ మాస్టర్ దృష్టిలో ఉండాలనుకోవడం వల్ల తను వీలయినంత వరకూ ఎక్కువ మంది అభ్యాసీలను కలుసుకోవాలని ఉన్నా, కుదరడం లేదని, మాస్టర్ తమ అసంతృప్తిని వెల్లడించారు. అందుకే మాస్టర్ ఎవరూ భంగపరచే అవకాశం లేకుండా విశ్రాంతి తీసుకోగలిగే చోటికి వెళ్ళిపోయారు. ఆ స్థలాన్ని రహస్యంగా ఉంచి ఆయనకు అవసరమైన విశ్రాంతిని కల్పించారు. ఏప్రిల్ 27 న (మాస్టర్) కాటేజీకి తిరిగి వచ్చేసారు.

## బాబూజీ పుట్టిన రోజు వేడుకలు

ఆదివారం ఏప్రిల్ 29 న (మాస్టర్) సత్సంగ్ నిర్వహించి 8 వివాహాలు జరిపారు. ఆ తరువాత వర్కింగ్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. సాయంత్రం డెన్మార్కులో వ్రాడ్స్ సాండే ఆశ్రమంలో బ్రదర్. భార్గవ్ మరియు బ్రదర్ కమలేష్ పటేల్ వీడియో కాల్ ఏర్పాటు చేసారు. వారితో మరునాటి ప్రసంగం కోసం ఏర్పాట్లను మాస్టర్ వచ్చి పర్యవేక్షించారు.

మాస్టర్ 30 న తొందరగా లేచారు. ఆయన సత్సంగం సుమారు ఒక గంట. పదినిమిషాలు. పాటు సాగింది. ఆ తరువాత ప్రసంగించి విస్పర్స్ ఫ్రం ది బ్రైటర్ వరల్డ్ నాల్గవ సంపుటిని, దాని యొక్క వివరణ కలిగిన ఆడియో సిడీని విడుదల చేసారు. ఆ తరువాత కొన్ని సందేశాలను వినిపించారు. మాస్టర్ విస్పర్స్ ను చదవడం ఎంత అవసరమో మళ్ళీ ప్రత్యేకంగా నొక్కి క్లుప్తంగా చెప్పారు.

ఉదయం 11 గంటలకు బ్రదర్.బాలసుబ్రమణ్యాన్ మాట్లాడిన మాటలను తన ఆఫీసు నుండి జాగ్రత్తగా విన్నారు. ఆ ప్రసంగం ఎంత బాగుందంటే అది మాస్టర్ గారితో సహా అందరు అభ్యాసీలను ఆకర్షించింది. ఆ ప్రసంగంలో అతను (మాస్టర్ల) జీవితానికి సంబంధించిన విషయాలను వివరించి, మనం ఆ గొప్ప వ్యక్తులను ఊరికే మెచ్చుకుని, ముఖస్తుతి చేయకుండా వారు జీవితాలనుంచి నేర్చుకొని వారిలాగా జీవించడానికి ప్రయత్నించాలని కోరారు.



మాస్టరు అలిసిపోయి ఉన్నందువలన, వీడియో కాల్ ద్వారా జరిగే యూరోపియను సెమినారును రద్దు చేయవలసి వచ్చింది. మధ్యాహ్నంపూట రొమేనియా నుండి వచ్చిన ఐదుగురు అభ్యాసీలను కలిసారు. రొమానియా మరియు రష్యాలలో వారి ప్రాంతీయ సంస్కృతి, పాశ్చాత్య ప్రభావం వలన దెబ్బతింటున్నదని, మాస్టరు విచారాన్ని వ్యక్తపరిచారు.

సాయంత్రం సత్సంగం జరుగుతుండగా, మాస్టరు గోల్ఫ్ కార్ట్‌లో ఆశ్రమం అంతా తిరిగారు. దారిలో చాలా చోట్ల ఆగి పిల్లలను కలిసారు. సో. సౌమ్య తన బృందంతో కలిసి చేసిన నృత్యం కనులపండువగా ఉండి, సాయంత్రపు కార్యక్రమం చాలాబాగా ముగిసింది.

## సెలెబ్రేషన్ తరువాత

మే 4 న పెద్ద చెట్టుని తీసుకువచ్చి గార్డెన్లో నాటుతుండగ చూడటానికి మాస్టర్ వచ్చారు. అందుకు కావలిసినదంతా సిద్ధంచేసుకొనివుండగా, ఇంకా కొంతమంది అభ్యాసులుకూడా వచ్చి చెట్టుని ఎత్తి కొత్త స్థలానికి తెచ్చారు. మాస్టరు అదంతా చూస్తూ సూచనలిస్తూ, చెట్టుని నాటిన తరువాత నీరు పోసారు.

ఒక U.S.A. సో. ట్రీవర్ పెట్మాన్ 'Transforming Solitude', మీద ఇచ్చిన TED ప్రెజెంటేషన్‌ను వీక్షించారు. మన జీవితాలు ఎంత శబ్ద కాలుష్యంతో నిండిపోయాయో, ధ్యానం చేస్తూవుండటం వలన ఎలా మన జీవితాలలో అంతర్సంబంధం మళ్ళీ ఏర్పరుచుకోవచ్చో చెప్పారు.

ఒక సాయంత్రం మాస్టర్ బెడ్‌రూమ్ నుండి ఆఫీస్‌రూమ్‌కి నడుస్తూండగ, ఒక సిస్టర్‌ని కలిసారు. అనుకోకుండ బ్యాగులో చేయిపెట్టి ఒక పండుతీసి ఆమెకిచ్చారు. ఆమె పండు తీసుకొని తాను గర్భవతినని చెప్పింది. ఆయన ఆశీర్వదించారు.

రాత్రి భోజనానికి ముందు మాస్టరు ఒక అభ్యాసీతో మాట్లాడుతుండగా ఆమె తమిళంలో ఉన్న ఒక నానుడిని చెప్పింది; అది "సింహం ఆకలితో ఉన్నా గడ్డి తినదు". దానిని వివరిస్తూ, "సింహం అహంకారంగా గాని, పొగరుగా గాని ప్రవర్తించటంకాదు, అది దాని స్వభావం, ఆ ప్రకారంగానే నడుచుకుంటుంది. జంతుజాతి కాని వృక్షజాతి కాని వాటి ధర్మంగా అవి నడుచుకుంటాయి, వాటి ధర్మాన్ని అధిగమించవు. మానవులు కూడా తమ ధర్మాన్ని అంటే తమ నిజ స్వభావాన్ని అనుసరిస్తూ, మానవ లక్షణాలను ప్రదర్శించాలికానీ జంతు లక్షణాలను కాదు."

## బీదర్ అభ్యాసీలకొరకు సెమినార్



మే 11 న అలహాబాద్ బ్యాంక్ నుండి వచ్చాక 100 మంది దాకా ఉన్న బీదర్ అభ్యాసీలను కలవటానికి డార్మ్ ఎ కీ వెళ్ళారు. వారితో హిందీలో ప్రసంగించిన తరువాత, అక్కడవున్న వారందరికి సత్సంగ్ నిర్వహించారు. సాయంత్రం అయ్యేసరికి ఆరోగ్యం బాగాలేక శ్వాశతీసుకోవడం కూడా కష్టమైంది. కారణం ఆలోచించగా, ఆయన ఉదయం బ్యాంక్‌కెళ్ళినపుడు అక్కడ వున్న దుమ్ము కారణం కావచ్చనుకున్నారు.

ఆదివారం మే 13 న, మాస్టర్ సత్సంగ్ నిర్వహించిన తరువాత సో. చక్రపాణి క్లుప్తంగా మాట్లాడారు. ఇతరులకు సహాయపడటం, ముఖ్యంగా వారు కష్టాల్లో వున్నప్పుడు సహాయపడటమనేది మానవులకున్న అద్భుతమైన సామర్థ్యం, అది మెషీన్ల శక్తి సామర్థ్యాల కంటే ఎంతో గొప్పది అని అన్నారు. మనలో దాగివున్న ఈ శక్తిసామర్థ్యాలను ఉపయోగించుకుని, అడ్డంకులను దాటుకుంటూ, ఆధ్యాత్మిక లక్ష్యాన్ని అతితక్కువ సమయంలో చేరాలి అని చెప్పారు.

మాస్టర్ రష్యన్ భాష గురించి, ఇతరభాషలు నేర్చుకోవటం గురించి మాట్లాడారు. ఒక అభ్యాసి, "నేను కొత్తభాషను నేర్చుకోలేక పోతున్నాను, ఎందుకంటే నేర్చుకొని ఏం ప్రయోజనం అనిపిస్తున్నది" అన్నప్పుడు, మాస్టర్ అన్నారు భాష వస్తుంది: అంతకంటే ఏం ప్రయోజనం కావాలి? పాశ్చాత్య ప్రభావం మనలను చాల చెడగొట్టింది. నేను ఎవరికైనా ధ్యానం చేయుటం ప్రారంభించమంటే, దాని వలన నాకేమి వస్తుంది అంటారు. నీకు ఏమి రాదు, కానీ నీవు ఏదో అవుతావు. ఆదే ఈ విషయనికి వర్తిస్తుంది.

## అండమాన్ , నికోబార్ ఐల్యాండ్స్ మరియూ హుబ్లి ( ఉత్తర కర్ణాటక ) సెంటర్ల అభ్యాసీలకు సెమినార్

అండమాన్, నికోబార్ నుండి ఒక అభ్యాసీ బృందం, మరియూ హుబ్లి ( ఉత్తర కర్ణాటక ) నుండి మరొక అభ్యాసీ బృందం సెమినార్‌కు ఒక వారం రోజుల పాటూ ఆశ్రమంలో ఉండేందుకు మే 15న ఆశ్రమానికి వచ్చారు.అండమాన్, నికోబార్ నుండి వచ్చిన 100 మంది అభ్యాసీలు ప్రయాణం ఎంతో ఖర్చుతో కూడి ఉన్నప్పటికీ సెమినార్ కు రావడానికి వారు చేసిన ప్రయత్నం చూసి మాస్టర్ సంతోషించారు.

> "... ప్రేమ కాలము, చోటుల దూరాన్ని అల్పమైనదిగా చేస్తుంది. నీవు ఎవరినైనా ప్రేమిస్తే వారు ఎక్కడున్నారన్న దానిని లక్ష్యపెట్టవు, "తను ఎప్పుడు నా మనసులో ఉన్నారు" అంటావు. దేనినైనా మనసులోనికి, లేదా మనమన్నట్లు హృదయములో కి తీసుకోనట్లైతే మనము కాలము, చోటులకు మరియు వాటి పరిమితులకు లోనవుతాము. నీవు అభ్యాసీవైనా, ఒక ఋషివైనా, ప్రేమించకపోతే అక్కడ దూరము ఉంటుంది."
>
> మే 18, 2012 చెన్నై







వీరిని మాస్టర్ 18 వ తేదీన న కలిసారు. సో.సోం కుమార్ మాట్లాడారు. ఆ తరువాత మాస్టర్ ప్రసంగించి సిట్టింగ్ ఇచ్చారు. ప్రేమ ఉన్నప్పుడు దూరభారాలు, సమయం, స్థలం ఇవేమీ అడ్డు రావని ఆయన అన్నారు.

మే 19 తేదీన మాస్టర్ ఒక ప్రైపే పడుకోడంతో వీపులో నొప్పితో లేచారు, ఆ నొప్పి నుండి ఉపశమనానికై ఆయన చికిత్స చేయించుకోవలసి వచ్చింది. సాయంత్రం ఆయన బుక్ స్టోర్ లో పెట్టిన కొత్త ఫోటో గ్యాలరీకు వెళ్ళాలనుకున్నారు. ఫోటో గ్యాలరీకి వెళ్ళిన తరవాత కాటేజ్ లోనికి వచ్చే ముందుగా ఎక్కౌంట్స్ ఏరియాలో ఉన్న ఆఫీస్ కు వెళ్ళి అక్కడ కొంత సమయాన్ని గడిపారు.

రాత్రి భోజనం తరవాత దాదాపు 10 సంవత్సరాల వయస్సు కల ఒక అబ్బాయి మాస్టర్ గారిని కలిసి ఆయనకు ఒక ఉత్తరాన్ని ఇవ్వాలని పట్టుదలతో ఉన్నాడు. చివరకు ఎలాగో అలా మాస్టర్ ను కలుసుకున్నాడు. మాస్టర్ ఆ అబ్బాయితో కొంత సమయాన్ని గడిపారు. ఆ అబ్బాయి తన సమస్యను మాస్టర్ కు చెప్పగా మాస్టర్ ఆ సమస్యకు పరిష్కారాన్ని తెలిపారు. ఆ అబ్బాయి పట్ల పూర్తి స్థాయిలో మాస్టర్ ఎలా శ్రద్ధ వహిస్తున్నారో చూడడం చాలా మనోహరంగా ఉంది.

## ఆశ్రమంలో సివిల్ పని

ధ్యానమందిరం పై కప్పు టైల్స్ తీసి నీరు కారకుండా ఉండేందుకు మరలా కొత్త కాంక్రీట్ వేసి మరమ్మత్తు పనులు చేపట్టారు. అనేక సెంటర్ల నుండి అభ్యాసీలు వారాంతరంలో వచ్చి ఈ పనిలో తమ సహాయాన్ని అందిస్తున్నారు. రోజు వారీ సత్సంగాలను లైబ్రరీ బేస్మెంటుకు మార్చారు. ఆదివారం సత్సంగం మాత్రం మెడిటేషన్ హాల్లో నిర్వహిస్తున్నారు.

మే 20 తేదీన మాస్టర్ పూర్తిగా ఒక గంట సేపు సత్సంగాన్ని నిర్వహించారు. సాయంకాలం లండన్ ఆశ్రమాన్ని ప్రారంభించవలసి ఉన్నందున, లండన్ ఆశ్రమంలో సమావేశమై ఉన్న అభ్యాసీలతో మాస్టర్ వీడియో కాన్ఫరెన్స్ కాల్ కు సమావేశమయ్యారు. అది చాలా సంక్షిప్త సమావేశం అయినప్పటికీ లండన్ అభ్యాసీలు మాస్టర్ గారిని చూసి ఆనందంతో ఉప్పొంగిపోయారు.

సాయంత్రం మాస్టర్ అండమాన్ నికోబార్ ఐల్యాండ్ అభ్యాసీలతో కలసి ఫొటో తీసుకున్నారు. దీని తరువాత మెడికల్ సెంటర్ కు వెళ్ళాలనుకుని అకస్మాత్తుగా మనసు మార్చుకుని కాటేజ్ లోపలకు వెళ్ళిపోయారు. హాల్ లో కూర్చుని అందరికీ సిట్టింగ్ ఇచ్చారు. ఇది అభ్యాసీలందరికీ ఎదురుచూడని ఆశ్చర్యమైన అందమైన అనుభవం.

మాస్టర్ మే 21 నుండి 26 తేదీ వరకూ గాయత్రిలో ఉన్నారు. అభ్యాసీలను ఎవరినీ అక్కడికి అనుమతించలేదు. 26 మధ్యాన్నం మాస్టర్ ఆశ్రమానికి వచ్చారు. సాయంత్రం ఆశ్రమం ప్రోజెక్ట్ గురించి మాట్లాడడానికి వచ్చిన ముంబై అభ్యాసీలతో తీరిక లేకుండా ఉన్నారు.

## కర్ణాటక, కోయంబత్తూర్ సెంటర్ల అభ్యాసీలకు సెమినార్

27 తేదీన మాస్టర్ కర్ణాటక, కోయంబత్తూర్ లోని వివిధ సెంటర్ల నుండి వచ్చిన అభ్యాసీలకు, అలానే పెద్ద సంఖ్యలో వచ్చిన చెన్నై చుట్టుపక్కల సెంటర్ల అభ్యాసీలందరకూ సుమారు 600 మందికి సత్సంగాన్ని నిర్వహించారు. తరువాత మాస్టర్ డార్మ్ A కు వెళ్లి అక్కడ ఉన్న అభ్యాసీలను ఉద్దేశించి ప్రసంగించారు. మాస్టర్ అతి ముఖ్యంగా ప్రేమను గురించి చెప్పుతూ, "అందరినీ ప్రేమించే ఆయనను మనం ప్రేమించలేనట్లయితే, ఆయన ప్రేమించే వారినందరినీ మనం ఎలా ప్రేమించగలము" అని అన్నారు. రీజన్లవారిగా, పాయింట్ల వారీగా అభ్యాసీలు ప్రగతి చెందడం అంశానికి వచ్చి, పైకి చూపిస్తూ/ఉద్దేశించి" మనము అక్కడ లేనట్లయితే మరెక్కడా లేనట్లే" అంటూ ఈ విషయాన్ని స్పష్టీకరించారు. కానీ మార్గమధ్యంలో ఎదురయ్యే వీటన్నింటికి ప్రాముఖ్యతను ఇవ్వకుండా లక్ష్యాన్ని చేరుకోడం పై దృష్టి మనం సారించాలి అన్నారు.






## గోవా అభ్యాసులతో

మాస్టర్ 20 నుండి 30 వ తేదీ వరకూ గాయత్రిలో ఉన్నారు. గోవా అభ్యాసీలను కలవడానికి మాస్టర్ 30 న ఆశ్రమానికి వచ్చారు. మాస్టర్ ఉదయం 11 గంటలకు డార్మెటరీకు వెళ్ళేసరికి అక్కడ 25 మంది అభ్యాసీలు మాత్రమే ఉండడం చూసి 150 – 200 మంది అభ్యాసీలు ఇప్పుడు ఇక్కడ ఉంటారని అనుకున్నాను అని అన్నారు. మాస్టర్ ప్రసంగించిన తరవాత సత్సంగాన్ని నిర్వహించారు. తన ప్రసంగంలో సహజమార్గసాధన సరళమని, ప్రభావవంతమైనదని, ఇంతటి సరళమైన సాధన గురించి అందరికీ తెలపడంలో కష్టమేముందని అన్నారు. సత్సంగం తరవాత అలసిఉన్న మాస్టర్ కాటేజ్ కు వెళ్ళారు. రాత్రి తరవాత మాస్టర్ ఒమేగా స్కూల్ అల్యూమ్ని అసోషియేషన్



సభ్యులను కలిసారు. స్వల్ప వనరులతో పనిచేస్తున్నప్పటికీ రికార్డులు రాయడం, ఖర్చులు, రశీదులు మొదలైన వాటి నిర్వహణను ఖచ్చితంగా ఉండాలనేది మాస్టర్ అభిప్రాయపడ్డారు. చేసే పని చిన్నదైనా పెద్దదైనా ప్రయత్నం ఒకేలా ఉండాలనే విషయాన్ని మనమందరం ఒక పాఠంగా తీసుకోవాలి.

## ఒమేగా అల్యూమ్ని సెమినార్

మాస్టర్ జూన్ 1 న లైబ్రరీ మీద గల కాన్ఫరెన్స్ హాలును, ఒమేగా స్కూల్ లో ఇప్పటివరకు ఉత్తీర్ణులైన రెండు బ్యాచ్ ల పిల్లలకు ఆ వారమంతటా నిర్వహించనున్న సెమినారును ప్రారంభించారు. ఆయన పిల్లలతో మాట్లాడి, వారందరికీ సిట్టింగ్ ఇచ్చారు. ఆ మధ్యాహ్నం మాస్టర్ గాయత్రికి వెళ్ళారు. కన్హా ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నందున, రిజిస్ట్రేషన్ పనులను ఆయనే స్వయంగా చేయడానికి హైదరాబాదుకు విచ్చేయాలని అనుకున్నప్పటికీ ఆయన ఆరోగ్య కారణాల దృష్ట్యా తన ప్రయాణాన్ని రద్దు చేసుకోవలసి వచ్చింది.

మాస్టర్ హైదరాబాద్ కు వెళ్ళనందున కన్హా ప్రాజెక్ట్ వాలంటీర్లను జూన్ 6 న గాయత్రికి ఆహ్వానించారు. వాళ్ళతో సుదీర్ఘ సమావేశానంతరం, ఈ ప్రాజెక్ట్‌ను జయప్రదం చేసినందుకు వాళ్ళకి కానుకలను ఇచ్చి అభినందించారు.

శుక్రవారం జూన్ 8 న మాస్టర్ సో. ఎమ్.డి. సంతానగోపాలన్ ఇంట్లో వారం రోజుల పాటు ఉండటానికి వెళ్ళారు.

మాస్టర్ జూన్ 14 న గురువారంనాడు ఆశ్రమానికి తిరిగి వచ్చారు. మరుసటి రోజు దంతచికిత్స తరువాత ముఖం వాచి ఉండగా చాలా బాధ పడుతున్నట్లు కనిపించారు.

## లక్నో అభ్యాసీల సెమినార్

లక్నో నుండి వచ్చిన 650 మంది అభ్యాసులు సెమినార్ కోసం సమావేశం అయ్యారు. సో. చక్రపాణి హిందీలో ప్రేమ మరియు తపన అనే భావాలు గల పాటలలోని పదాలను ఉటంకిస్తూ సులభ రీతిన ప్రసంగించారు.

శనివారం మాస్టర్, ప్రిఫెక్ట్ లకు సిట్టింగ్ ఇచ్చిన తరువాత అస్వస్థత కారణంగా విశ్రాంతి తీసుకోవలసివచ్చినందున లక్నో అభ్యాసులను కలువలేక పోయారు. సో. వినోద్ మిశ్రా "మాస్టర్ ను అన్ని పరిస్థితులలోను సంతోషంగా ఉంచడం ఎలా ?" అనే అంశం పై ప్రసంగించారు. ఆ తరువాత మాస్టర్ ఇదే విషయంపై మాట్లాడుతూ, ఇవ్వడం అనే వైఖరి గురించి స్పష్టీకరిస్తూ , ఇవ్వడం అనేది కూడా అంతరంగం నుండి భక్తి వైఖరితో ఇవ్వాలని అన్నారు.

ఆ సాయంత్రం మాస్టర్ లక్నో నుండి, ఇతర సెంటర్ ల నుండీ వచ్చిన అభ్యాసీ పిల్లలను, ప్రిఫెక్ట్ లను విడి విడిగా రెండు సమావేశాలలో కలిసారు. 80 మందికి పైగా పిల్లలూ, యువత మాస్టర్ ను కలిసారు. అందరికీ ఆయన చాక్లెట్స్ పంచి, కాసేపు మాట్లాడారు. తరువాత లక్నో నుండి వచ్చిన 17 మంది ప్రిఫెక్టులకు సిట్టింగ్ ఇచ్చారు.

మాస్టర్ 17 ఉదయం సత్సంగ్ నిర్వహించారు. చెన్నై సమీప కేంద్రాల నుండి మరియు లక్నో నుండి వచ్చిన అభ్యాసుల పెద్ద సమూహంతో హాలు నిండిపోయింది.




క్రిందటి రోజు లక్నో అభ్యాసులను కలువలేకపోయినందున, డార్మ్ A లో ఉదయం 11 గంటలకు వాళ్ళను కలవాలని మాస్టర్ అనుకున్నారు. మాస్టర్ హిందీలో ఉపన్యసిస్తూ భవిష్యత్ కోసం మంచి పనులను వాయిదా వేయరాదని, వర్తమానంలో అప్పటికప్పుడు చెయ్యటంలోని అవసరాన్ని, ప్రాముఖ్యత లోని ఔచిత్యాన్ని స్పష్టీకరించారు. వయస్సు మళ్ళిన తరువాత ఆధ్యాత్మికతను ఆశ్రయించడం తెలివి తక్కువతనం అని అన్నారు. మాస్టర్ వివేకం గురించి బాబుజీ గారు అన్న మాటలను పునఃశ్చరించారు–"మరుక్షణంలోనే చనిపోతామనేలా జీవించే వివేకం కలిగి ఉండాలి" అని అన్నారు. ఉదయమే అభ్యాసులు సత్సంగుకు హాజరు అయినందున మళ్ళీ సిట్టింగ్ కావాలా అని ప్రసంగం తరువాత అడిగారు. అభ్యాసీలు సత్సంగ్ కావాలని అభ్యర్ధించారు. సమావేశమైన అభ్యాసీలు సెమినార్ లో ఆయన చుట్టూ గుమికూడకపోవడంతో, క్రమశిక్షణనూ, నిశ్శబ్దతనూ పాటించడం వలన ఆయన స్వేచ్ఛగా నడవగలిగారు.

## మాస్టర్ – వారి పని

"మన పిల్లలు ప్రత్యేకత కలిగిన జాతి వారౌతారా?" అనే పేరు గల, ఆలోచింపచేసే,ప్రేరేపించే జువన్ ఎన్రిక్వెజ్ ప్రసంగాన్ని మాస్టర్ చూసారు.శ్రద్ధగా విన్న తరువాత మానవుని వికాసంలో ఆయన గమనించిన విషయాలపై వ్యాఖ్యానించారు.

ఆయన కుడి భుజంలో నొప్పితో కొన్ని వారాల నుండి బాధ పడుతున్నారు. ఫిజియోథెరపిస్ట్ పర్యవేక్షణలో వ్యాయామం ప్రతీ రోజు ఓర్పుతో చేస్తున్నారు. పరిస్థితులు ఎలా ఉన్నా ఆయన తన రోజువారీ పనులను కొనసాగిస్తూనే ఉన్నారు.ఆయన ఆరోగ్య దృష్ట్యా ప్రక్కన ఉంచిన క్రొత్త ప్రిఫెక్టుల ప్రతిపాదనలు ఆయన సమ్మతికై ఉన్నాయని చెప్పడంతో, మాస్టర్ వెంటనే వారిలో నలుగురిని పిలిచారు.

మాస్టర్ పిల్లలతో సమయాన్ని గడుపుతూ పిల్లలో ఒక్కరై మట్లాడారు. పాపతో వచ్చిన ఒక జంట మాస్టరును పేరు పెట్టమని అడుగగా, ఒక నిముషం ఆలోచించి, 'సరస్వతి' అని పేరు పెట్టారు. ఆయన పాపను పలుకరించినపుడా పాప స్పందించి, నవ్వడం మొదలుపెట్టింది. "మాస్టర్, పాపలు మీతో మాట్లాడుతారా?" అని అభ్యాసీ అడిగిన ప్రశ్నకు జవాబుగా, "లేదు, వాళ్ళు మాట్లాడరు. నన్ను గుర్తించినపుడు నవ్వుతారు" అని అన్నారు.మనలో ఎంతమంది మొట్టమొదటిసారిగా ఆయనను కలిసినపుడు వారిలోని మాస్టర్ను గుర్తించగలిగాము?

# యూత్ ప్రోగ్రామ్స్



## పన్వేల్

పన్వేల్ ఆశ్రమం 13 – 17 వయస్సు గల 45 మంది పిల్లలకు ఏప్రిల్ 20 – 22 తేదీలలో శిబిరాన్ని నిర్వహించింది. వీరి వయస్సులను దృష్టిలో పెట్టుకుని అంశాల ఎంపిక జరిగింది. ప్రార్ధనతో ప్రారంభించిన శిబిరంలో పిల్లలలోనీ ప్రతీ ఒక్కరూ క్రొవ్వొత్తిని వెలిగిస్తూ భగవంతుడు అంటే తమకు అర్ధమైనది చెప్పాలి. పిల్లలను ప్రముఖ వ్యక్తుల పేర్ల–వారి విశిష్ట లక్షణం తో గ్రూపులను చేసారు. ఉదా: 'మదర్ థెరిసా–కేర్ ఫర్ కాండిల్స్, 'చారీజీ, ది మాస్టర్–ది లవ్ లాంప్స్, 'అబ్రహం లింకన్ –ది ట్రస్ట్ టార్చ్' మొదలైనవి. ప్రతి గ్రూప్ కు అసంపూర్ణమైన కథను ఇచ్చి, పిల్లలు దానిని పూర్తి చేసి, పప్పెట్స్ తోనూ, మాస్కులతోనూ నటించాలి.

వివిధ రంగాలలో నిపుణులైన వారు పిల్లలకు సమైక్యత, నిర్వహణ,ఆరోగ్యం, పోషణ, చురుకుదనము, ఉత్సాహం అను అంశాలను చర్చించారు. ఆశ్రమంలోని పచ్చదనంను పిల్లలు సంభ్రమాశ్చార్యాలను కొలిపేలా చిత్రీకరించారు. ట్రెజర్ హంట్ ను ఆడడంలో పిల్లలు ఉత్సాహం కనబరిచారు. పాల్గొన్న పిల్లలందరికి గ్రూప్ ఫోటోలను బహుకరించారు.

## మనప్పాకం, చెన్నై

17 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతకు మనప్పాకంలో మే 27 న 'నిరాడంబరంగా ఉండు. ప్రకృతి తో సారూప్యతను కలిగి ఉండు' అనే అంశం పై కార్యక్రమాన్ని నిర్వహించారు. వృక్ష సంరక్షణకై పని చేస్తున్న స్థానిక ఎన్ జి వో ఆశ్రమంలో 'నేచర్ వాక్' ను నిర్వహించారు. ఇందులో 50 మంది యువత పాల్గొన్నారు. వీరు వివిధ రకాలైన చెట్ల ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు. సరళంగా జీవించడం ప్రాముఖ్యాన్ని తెలుపుతూ ప్రసంగించిన తరవాత ఈ అంశం పై మాస్టర్ గారి ఉద్దేశాలను అందరితో పంచుకున్నారు. నాలుగవ నియమంను గ్రూపులుగా చర్చించారు. ఈ కార్యక్రమం పరస్పర చర్చలతో, ప్రయోగాత్మకంగా, ఉపయోగకరంగా ఉంది.

## బనశంకరి ఆశ్రమం, బెంగుళూరు



బెంగళూరు యువతను కలుపుకునే ప్రయత్నంలో భాగంగా జనవరి 2012 నుండి కార్యక్రమాలు ప్రారంభించారు. నెలలో ఒకసారి ఒక ఆదివారంనాడు రెండు గంటలసేపు జరుగుతున్న ఈ ఈ కార్యక్రమాలలో పాల్గొనేవారి సంఖ్య నెమ్మదిగా అయినా సరే నిర్దిష్టంగా పెరుగుతున్నది. యువతను మిషను కార్యక్రమాలలో పాలుపంచుకునేటట్లు చేయుటం,లక్ష్యం దిశగా మనం చేసే ప్రయాణంలో పరస్పరం ఒకరి నుండి మరొకరం నేర్చుకోవడం అనేవి ఈ కార్యక్రమాల నిర్వహణ ముఖ్యోద్దేశం .

కార్యక్రమాలలో కేవలం 'సాధన' అంశంపైననే చర్చించడం కాకుండా, 'నేను సహజమార్గంలో ఎందుకు ఉన్నాను?', 'నేను ఎవరిని?', 'ఉండటం నుండి అవటం' వంటి ఇతర విషయాలను కూడా ఎంపిక చేసారు. చిత్రకళ, సంగీతం, పద్యాలు, నాటకాల ద్వారా కొత్త విషయాలను నేర్చుకునే ప్రయత్నాన్ని ప్రతి సదస్సులో ప్రవేశపెట్టారు. ఆత్మావలోకనం చేసుకోడం, చర్చలు మాత్రమే కాకుండా, వినోదాన్ని కలిగిస్తూ పాల్గొన్నవారందరిలో సామీప్యతను పెంపొందింపచేసే అందరూ ఒకటేనన్న భావన కలగచేసే కొన్ని ఆటలులాంటివి కూడా వీటిలో ఉన్నాయి. ప్రతీ సదస్సు చివరగా మాస్టర్ గారి ప్రసంగాలతో, అంశాల ఆధారంగా ఉన్న ఆడియో వీడియోల ప్రదర్శన ఆలోచనలను ప్రేరేపించేవిగా , స్పష్టతను కలిగింపేవిగా ఉన్నాయి. రెసిడెన్షియల్ క్యాంప్, సమీప సెంటర్ల సందర్శన, నాటకాలు రూపొందించడం, ఫొటోగ్రఫీ పోటీలు మొదలైన అనేక కార్యక్రమాలను రాబోయే కాలంలో నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మాస్టర్ గారి మార్గదర్శకత్వంలో ఈ బృందం వారు పురోగతి చెందుతూ, తోటి సోదరీసోదరుల సహకారంతో తమ కాలేజీలో, పని చేసే చోట ఉండే వత్తుడులను ఎదుర్కొనే సమర్థత వీరికి కలగాలని మేము ఆశిస్తున్నాము.





## మహారాష్ట్ర

ముంబయి పన్వేల్ ఆశ్రమంలో, ఆధ్యాత్మిక సాధన దాని ప్రాముఖ్యతమీద యువత దృష్టిని మళ్ళించటం కోసం, ఏప్రిల్ నెలలో 14, 15 తేదీలలో రెండు రోజుల కార్యక్రమాన్ని ఒక దానిని ఏర్పాటు చేసారు. దీనిలో ముంబాయి, పూనె, నాసిక్ కేంద్రాలనుండి సుమారు 78 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ సమావేశపు చర్చనీయాంశం, "వారి మార్గాలను అనుకరించడం" (Emulating His Ways). ఈ కార్యక్రమాన్ని మూడు భాగాలుగా విభజించారు. ఒక్కొక్క సెషనుకి ఒక్కొక్క ప్రశ్ననిచ్చారు: 'నేనేమి చెయ్యాలి?', 'నేనెలాగ ప్రవర్తించాలి?', 'నేను అంతర్ముఖంగ ఎలా ఉండాలి?' వీటిల్లోనే – సాధన, సౌశీల్య నిర్మాణం, ఆలోచన, ప్రవర్తనాతీరు, మరియు మార్పు వంటి విషయాలుకూడా కలిసున్నాయి. చివరగా దశనియమాలపై నిర్దిష్టమైన ఒక కార్యక్రమం జరిగింది. మిషన్లోని వాలంటరీ వర్క్ ప్రాముఖ్యత గురించి, ఒక ఫెసిలిటేటరు సంక్షిప్తంగా మాట్లాడారు. రెండవరోజున అనుభవమున్న అభ్యాసీలు, ప్రిసెప్టర్లు, ఫంక్షనరీలు, కార్యక్రమ నిర్వాహకులు, ఫెసిలిటేటర్లు–సాధన ముఖ్యాంశాల కు సంభందించినవి, దైనందిన సాధన లో గల సందేహాల స్పష్టీకరణలు, అనుభవాలకు సంబంధించిన ఇలాంటివే మరెన్నో ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. దానివలన యువతకు గల ఎన్నో సందేహాలు నివృత్తి అయ్యాయి. ఆలోచన, ప్రవర్తనా వైఖరులు మరియు మార్పు గురించిన ప్రెజెంటేషను తరువాత వినోదభరితమైన కార్యక్రమాలు జరిగాయి. తరువాత పూనె నుండి వచ్చిన సో.అమోల్ 'ధ్యానం' మీద ఒక 2D వీడియో క్లిప్పింగ్ లను అందరితో పంచుకున్నారు. కొన్ని భజనల అనంతరం సహజమార్గ పుస్తకాల పై ఒక ప్రజంటేషన్ ను చూపడం జరిగింది.

## నోయిడా

నోయిడా సెంటరు యువత బృందం వారు 6 – 11 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మే, జూన్ నెలలలో వివిధ రకాలైన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు వారు 15 రోజులకొకసారి నిర్వహించిన వేసవి తరగతులలో 'స్నేహం', 'అందరితో పంచుకోవటం', 'సహకారం', 'వినటం అనే కళ' లాంటి అంశాలు ఇందులో ఉన్నాయి. ఈ యువ బృందం స్కూళ్ళకు వెళ్ళి వారి అనుమతితో VI - X తరగతుల వారికి కూడా ఆధ్యాత్మిక విలువ ఆధారితమైన తరగతులను తొందరలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# పిల్లల సమ్మర్ క్యాంప్





## మనప్పాక్కం, చెన్నై

మనప్పాక్కం ఆశ్రమంలో మే 7 – 9 తేదీలలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్ లో 7 – 13 సంవత్సరాల మధ్య వయస్సు కల పిల్లలు 120 మంది పాల్గొన్నారు. మొదటి రోజు జరిగిన అనేక కార్యక్రమాలలో హస్తకళల ప్రదర్శనలు , అలానే "ప్రేమలో క్రమశిక్షణ" అనే అంశం పై ఎంపిక చేసిన కొన్ని ఔట్ డోర్ గేమ్స్ ఉన్నాయి. తరవాత పిల్లల కోసం విలువలతో కూడిన ఒక చలనచిత్ర ప్రదర్శన జరిగింది.

"సరళత్వం– సునిశితత్వం" అంశాన్ని రెండవ రోజుకు ఎంపిక చేశారు. హస్తకళల కార్యక్రమం, ముఖాముఖి చర్చతో కూడి ఉన్న విద్యావంతమైన ఒక క్విజ్ కార్యక్రమం, కుండల తయారీ ప్రక్రియల కార్యక్రమాలు పిల్లలందరినీ తీరిక లేకుండా నిమగ్నులై ఉండేటట్లుగా చేశాయి.

మూడవరోజుకు "ఆరోగ్యం మరియూ ప్రకృతితో సామరస్యం" అంశాన్ని ఎంపికచేయడం జరిగింది. "Body Atlas" పై ఒక డాక్యుమెంటరీ, టీ షర్ట్ పైంటింగ్, తోలుబొమ్మలాట, ట్రెజర్ హంట్ కార్యక్రమాలు అందరినీ ఆహ్లాదంలో ముంచెత్తాయి. ఈ క్యాంప్ సమయంలో తయారు చేసిన మిఠాయిలను ప్రదర్శనకు ఉంచారు. ఈ కార్యక్రమానికి అదనంగా చేరుస్తూ "ట్రీ వాక్" అని పేరు పెట్టిన మరో కార్యక్రమాన్ని స్ధానికంగా ఉన్న NGO ఒకరు ఏర్పాటు చేశారు. ఆశ్రమంలో ఉన్న విభిన్నమైన వృక్షజాతులను గురించి తెలుసుకోడానికి పిల్లలందరూ దీనిలో పాల్గొన్నారు. ఈ క్యాంప్ పై పిల్లలు, వారి తల్లితండ్రులు వెల్లడించిన అభిప్రాయాలు ఎంతో అనుకూలంగా, ప్రేరణాత్మకంగా ఉన్నాయి.

## వడోదరా

మే 26, 2012 శనివారం ఒక రోజుకు వడోదరా సెంటర్ వారు పిల్లలకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ లో అరపై మంది పాల్గొన్నారు. లాలాజీ మహరాజ్, బాబూజీ మహరాజ్ ల పై ఆధారితమైన స్లైడ్ షో , కధలు, ఆటలు, పాటలతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. నైతికవిలువలను బోధిస్తున్న విభిన్న కార్యక్రమాల నుండి పిల్లలు ఎంతో లబ్ధిని పొందారు.



## పన్వేల్, ముంబై

మే 25 – 27 తేదీలలో నిర్వహించిన ఒక సమ్మర్ క్యాంప్ లో 8 –12 సంవత్సరాల వయస్సు గల ఇరపై మంది పిల్లలు పాల్గొన్నారు. పిల్లలను బృందాలుగా విభజించి వారికి అంశాలను కేటాయించి క్యాంప్ మూడవ రోజున వాటిని వివరించవలసినదిగా కోరారు. ప్రకృతి అధారంగా (ఫొటోలు, కాగితపుముక్కలు, అగ్గిపుల్లలు మొదలైన వాటిని ఉపయోగించి చేసే చిత్రపటాలు) అమూర్తచిత్రలేఖనాలను పిల్లలు తయారుచేశారు. పిల్లలలో కొందరు స్వరపరచిన ఒక గీతాన్ని అందరూ నేర్చుకుని సంగీతసదస్సులో పాడడం జరిగింది. ఆ సాయంత్రం జరిగిన అకాశం వంక చూడడం అన్న సందర్భం అందరికీ ఎంతగానో నచ్చింది. నిపుణుల ఆధ్వర్యంలో గోడ పై నుండి తాడుతో కొందకు దిగడాన్ని చేస్తూ పిల్లలందరూ కొంత సాహసకృత్యం చేశారనే చెప్పాలి. పిల్లలు వినోదంతో, టీం వర్క్ తో కూడి, నూతనత్వంతో ఉన్న ఎన్నో ఆటలను అందరితో కలసి ఆడుకున్నారు. చిత్రకళలు, హస్తకళల సదస్సులో రంగులతో తయారుచేసిన ఫొటో ఫ్రేం లలో పిల్లల గ్రూఫ్ ఫొటోను అంటించి జ్ఞాపికగా వారందరికీ ఇవ్వడం జరిగింది. "శక్తిసామర్ధ్యం" అంశంపై ఒక క్విజ్ ను నిర్వహించారు. ఆశ్రమంలో వెల్లివిరిసిన ఒక ప్రత్యేకమైన వాతావరణం అమాయకత్వంతో ఉండే పసిహృదయాల పట్ల మరింత శ్రద్ద వహించినట్లుగా అనిపించింది.

## పిలిభిత్

10–14 సంవత్సరాల వయస్సుగల పిల్లలు పిలిభిత్ సెంటర్ లో మే 25 నుండి జూన్ 3 వరకూ ఏర్పాటు చేసిన ఒక క్యాంప్ లో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. పదిరోజులుగా సాగిన ఈ కార్యక్రమంలో ప్రతీ రోజూ ఉదయం 6.30 కు ప్రారంభమయ్యి ఉదయం 9.30 వరకూ తరగతులు జరిగేవి. ఈ తరగతులు నవ్వులతో, ప్రేరణతో, విద్యతో నింపబడి ఉన్నాయి. నైతికమైన, సాఘికపరమైన విలువలతో ఉన్న కార్యక్రమాలు ఆటలు, చిత్రలేఖనం, వ్యాసరచనలతో కొనసాగాయి.

ముగింపు రోజున తల్లితండ్రులకు , గార్డియన్ లకు ఒక ఓపెన్ హౌస్ ను నిర్వహించారు. ఈ సమ్మర్ క్యాంప్ లో పాల్గొన్న పిల్లలలో తరవాత వారిలో బాహ్యంగా కనిపిస్తున్న అనుకూలమైన మార్పుల పట్ల పెద్దలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ప్రకటనలు

### మాస్టర్ గారి 86 వ జన్మదినవేడుకలు

తిరుప్పూర్, డైమండ్ జూబ్లీ పార్క్ నందు జూలై 23–25, 2012న జరగబోవు మాస్టర్ గారి 86వ జన్మదినవేడుకలకు అభ్యాసీలందరినీ ఆహ్వానించడం జరిగింది.

### నూతన ZIC ల నియామకం

**Zone 2A - ఉత్తర తమిళనాడు**

సోదరులు. ఎస్. ప్రకాష్ స్థానంలో సోదరులు. బి.ఎస్.మురుగన్ (హొసూర్) నియామకం.

**Zone 8 - మధ్యప్రదేశ్**

సోదరులు. వికల్ప్ ముంద్ర స్థానంలో సోదరులు. ప్రభాకర్ దాస్ ( భోపాల్ ) నియామకం .

**Zone 12B - యూ పి సెంట్రల్**

సోదరులు. శ్యాంజీ మెహరోత్రా స్థానంలో సోదరులు. అశోక్ గార్గ్ (లక్నో) నియామకం

**రిట్రీట్ సెంటర్, పాన్సెట్**

మేనేజర్ సోదరులు. కె.టి. మంజునాత్ స్థానంలో సోదరులు. డా. రాజేంద్ర రాథోర్ నియామకం. ఈ నియామకం జూన్ 15, 2012 నుండి అమలుకు వస్తుంది.

**క్రెస్ట్ బెంగుళూర్**

డైరెక్టర్ సోదరులు. డా.పెరుమాళ్ స్థానంలో సోదరి.సీతాకుంచితపాదం నియామకం. ఈ నియామకం మే 2012 నుండి అమలుకు వస్తుంది.

## పుల్గావ్ ఆశ్రమం ప్రారంభోత్సవం.

మాస్టర్ ఏప్రిల్ 22 న మహారాష్ట్ర పుల్గావ్ ఆశ్రమాన్ని వీడియో ద్వారా ప్రారంభించి అక్కడ ఉన్న అభ్యాసీలందరకూ సత్సంగాన్ని నిర్వహించారు. ఈ సందర్భంలో ZIC సోదరులు వైద్య తో సహా మరికొద్ది మంది అభ్యాసీలు మాస్టర్ గారితో మనసాన్నిధ్యంలో ఉన్నారు.

చిన్నదిగా, అందంగా ఉన్న ఈ పుల్గావ్ ఆశ్రమం మొత్తం స్థలం 10494 చదరపు అడుగులు కాగా ఆశ్రమాన్ని 2290 అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. సుమారు 300 మంది అభ్యాసీలకు సరిపడే ఈ ఆశ్రమాన్ని లైబ్రరీ, కిచెన్, సర్వీస్ కౌంటర్ బాత్రూమ్ టాయ్లెట్ సౌకర్యాలతో నిర్మించారు. పుల్గావ్ , అమరావతి, వార్ధా, యోత్మాల్, చంద్రాపూర్ అలానే నాగ్పూర్ సెంటర్ ల నుండి 200 మందికి పైగా అభ్యాసీలు ఈ ఉత్సవానికి హాజరయ్యారు. మాస్టర్ అభ్యాసీల హృదయాలను తన ప్రేమతో నింపడం ద్వారా వారి ఆధ్యాత్మిక ప్రగతికి ఆవశ్యకమైనదంతా వారికి అందించారు.



"జ్ఞాపకం ప్రియుణ్ణి ప్రియతమునికి చేరువగ చేస్తుంది. ఈ సామీప్యానికి హద్దు అంటూ ఏదీ లేదు. ప్రేమ అధికమౌతున్న కొద్దీ ఆ పరమాత్మునికి అతి దగ్గరగా నీ స్థానాన్ని పదిల పరచుకోడానికి కృషి చేయాలి. దానిని అభివృద్ధి చేసుకోడం మీ చేతుల్లో పని."

కంప్లీట్ వర్క్స్ ఆఫ్ రాం చంద్ర , వాల్యూం. 1,
చాప్టర్ "మార్గం 2", పేజ్ సెం 207
బాబూజి మహరాజ్.

# శిక్షణా కార్యక్రమాలు

## జోధ్పూర్,రాజస్థాన్

జూన్ 3 వ తేదీన "సోదరభావన" పై ఒక వర్క్ షాప్ ను ఏర్పాటుచేశారు. మాస్టర్ మనలను ఎలా తయారుకావాలని కోరుకుంటున్నారో అలా తయారుకావడానికి అభ్యాసీ లందరూ అత్యుత్సాహంతో, చైతన్యంతో పాల్గొన్న ఈ వర్క్ షాపు ముందుగా ప్రార్ధనతో ప్రారంభించారు. మధ్యాహ్నభోజనానంతరం మన వంతు బాధ్యతగా మనం ఏం చేయాలి అని ఆత్మావలోకనం చేసుకుని, మారడానికి నిర్ణయం తీసుకుని , దేనిలా మారాలి, మార్పుకు తగ్గటుగా ఎలా ప్రవర్తించాలి అన్న ఆలోచనలను ప్రతీ ఒక్క అభ్యాసీ అందరితో పంచుకునే విధంగా ఒక సమగ్రమైన సదస్సును నిర్వహించారు. విధేయతగా, క్రమశిక్షణగా క్రమం తప్పక సాధన చేస్తూ మాస్టర్ గారికి పూర్తి సహకారాన్ని అందించాలని మనలో ప్రతీ ఒక్కరిలో నిగూఢంగా ఉండే సేవ, ప్రేమ భావనలు కేవలం మాస్టర్ గారి పట్ల మాత్రమే ఉండాలని అభ్యాసీలందరూ ఏకాభిప్రాయానికి వచ్చారు. మాస్టర్ తానే ఒక ఉదాహరణగా తయారయ్యి మనకు బోధించడం ద్వారా ఆయన మనల నుండి ఆశిస్తున్నది, మనం గమనించవలసిన, పరిగణించవలసిన లక్ష్యం కూడా ఆయనే అనే సంకేతాన్ని మనకు అందచేస్తున్నారు. సాయంత్రపు సత్సంగం తరవాత నూతన ప్రారంభానికి చేసిన ప్రార్ధనతో ఈ సదస్సు ముగిసింది.





# శిక్షణా కార్యక్రమాలు ...కొనసాగింపు

## షిల్లాంగ్, మేఘాలయ



షిల్లాంగ్లో మొదటిసారిగా మే 6 న 12 మంది అభ్యాసీలకు ఒక శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ప్రతిఫలితాలు, పరిశీలనల ద్వారా ధ్యానపద్ధతి బోధన అనే అంశాన్ని ఎంచుకున్నారు. ప్రస్తుతం తాము ఆచరిస్తున్న ధ్యానవిధానాన్ని మార్చవలసిన ఆవశ్యకతను పాల్గొన్నవాందరిలో ఆడియో వీడియో క్లిప్పింగ్స్, ప్రజంటేషన్ లు, 'I am telling you' శీర్షిక గల బాబూజీ వీడియో ప్రదర్శనలు కలిగించాయి.

## ఇండోర్, మధ్యప్రదేశ్

డైరీ రైటింగ్ కోసం ఇండోర్ ఆశ్రమంలో మే 26 న ఏర్పాటుచేసిన 'Grounding in the practice' సదస్సులో 20 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ సదస్సు సత్సంగంతో ప్రారంభమై తరవాత మాస్టర్ గారి వీడియో ప్రజంటేషన్ తో కొనసాగింది. అభ్యాసీలు డైరీ వ్రాయడం పట్ల తమకు గల అలవాటును, పద్ధతిని ఒకసారి పరిశీలించుకుని గుర్తించిన ఆవశ్యకమైన విషయాలను రాసుకున్నారు. మాస్టర్ గారు చెప్పిన విషయాలతో కూడిన ఒక ప్రజంటేషన్ ను చూపగా తరవాత గ్రూప్ డిస్కషన్ జరిగింది. డైరీ రాయడం ప్రాధాన్యతను తెలుపుతున్న మాస్టర్ గారి ' Naked Self ' అనే ప్రసంగంతో ఈ కార్యక్రమం ముగిసింది.

## ఉత్తర్ ప్రదేశ్

మే 13-20 తేదీలలో గోరఖ్పూర్ సెంటర్ వారు నిర్వహించిన 'Grounding in the practice' ఒక కార్యక్రమంలో సుమారు 30 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. పాల్గొన్నవారిని ముందుగా మార్గదర్శకసూత్రాలను చదివి తమ అభిప్రాయాలను తెలపవలసినదిగా కోరారు. ఈ సదస్సు సమయంలో మాస్టర్ గారి సందేశాన్ని వినిపించిన తరవాత ఇచ్చిన కొన్ని ప్రశ్నలకు తమ డైరీలలో జవాబులను రాసుకోవలసినదిగా అభ్యాసీలను అడగడమైనది. రెండు విభాగాలుగా డైరీ రైటింగ్, నిర్మలీకరణల పైజరిపిన సదస్సులో వీటి ముఖ్యవిషయాలను తెలుసుకున్నారు. బెహరై, బలియా సెంటర్ లలో కూడా ఈ సదస్సులను ప్రారంభించారు.



## ప్లానింగ్ వర్క్ షాప్, మైసూర్, కర్ణాటక

మే 19-20 తేదీలలో దక్షిణ కర్ణాటక జిల్లాల వారీగా, వివిధ సెంటర్ ల నుండి వచ్చిన కోఆర్డినేటర్ లకు ప్లానింగ్ వర్క్ షాప్ ను ఒక దానిని మైసూర్ ఆశ్రమంలో నిర్వహించారు. జోన్ లో పదమూడు మంది కో ఆర్డినేటర్ లు ఉండగా బెంగుళూర్ లోని హెల్ప్ డెస్క్ వాలంటిర్ల బృందం వీరికి తమ సహాయసహకారాన్ని అందచేస్తున్నారు. ముందుగా పాల్గొన్నవారి పరస్పర తొలి పరిచయాలతో ఈ వర్క్ షాప్ ప్రారంభమయ్యింది. జోన్ పరిధిలోని ప్రస్తుతవిషయాలను ముందుగా జోనల్ ఇన్చార్జ్ అందరికీ తెలియచేశారు. సెంటర్ల ప్రస్తుత పరిస్థితులను, గతసంవత్సరం లో చేపట్టిన ముఖ్యచర్యలను, వారెదుర్కొన్న సవాళ్లను చర్చించడానికి పాల్గొన్నవారందరూ బృందాలవారీగా ఏర్పడ్డారు. రెండవ రోజున సత్సంగం అనంతరం 'విధి – బాధ్యత' (Duty and Responsibility ) శీర్షిక గల మాస్టర్ గారి ప్రసంగపు వీడియోను ప్రదర్శించారు. తరవాత వారు సెంటర్లలో అభ్యాసీల సంఖ్య, శ్రేష్ఠత లను మెరుగుపరచడానికి అవసరమైన ప్రణాళికలను చర్చించారు. పెద్దసెంటర్ల వారు కూడా ఆశ్రమనిర్వహణకు సంభందించిన కార్యక్రమాలను చర్చించారు. లక్ష్యంపై గురి పెట్టడం కన్నా హృదయపూర్వకంగా లక్ష్యాన్ని చేరుకోడానికి సిద్ధపడవలసిన ఆవశ్యకతను మరలా సూటిగా స్పష్టంగా అందరికీ చెప్పడం జరిగింది. పాల్గొన్నవారందరూ ఈ వర్క్ షాప్ లో హృదయపూర్వకంగా పాల్గొని, సామాన్యమైన విషయాలకు పరిష్కారాలను, అంతరంగపు నూతన దృక్పధాన్ని కనుగున్నందుకు సంతోషంగా ఉన్నారు.

## గోద్రా, గుజరాత్

క్రెస్ట్ రూపొందించి నిర్దేశించిన అభ్యాసీ శిక్షణా కార్యక్రమం లెవల్ -1 ను 13 మంది అభ్యాసీలకు మే 19 న గోద్రా ఆశ్రమంలో నిర్వహించారు. అతిధులు, అభ్యాసీల బంధువులు కొందరు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ శిక్షణాకార్యక్రమం ప్రశ్నోత్తరాలతో సాగింది. కొత్తగా సాధన చేపట్టిన వారికి, అతిధులకు పరిచయాత్మకపుస్తకాలను అందచేశారు. ఈ కార్యక్రమం ఎంతో ప్రోత్సాహకరంగా ఉండి మిషన్లో కొత్తగా చేరిన అభ్యాసీలకు కనువిప్పు కలిగించేదిలా ఉంది.





## కాంతి కేంద్రం

# రత్లాం ఆశ్రమం, మధ్యప్రదేశ్




రత్లాం మధ్యప్రదేశ్ యొక్క పశ్చిమదిశలో నున్న ముఖ్యమైన జిల్లాల్లో ఒకటి. రత్లాం మాల్వా ప్రాంతంగా అందరికీ సుపరిచితం. జిల్లా కార్యనిర్వహణకు ప్రధానకేంద్రమైన రత్లాం పట్టణం ఒక ముఖ్య వ్యాపారకేంద్రం కూడా. ముంబై, ఢిల్లీ పట్టణాల నుండి రత్లాం కు రైల్ మార్గం ద్వారా చేరుకోడానికి పన్నెండు గంటల లోపు ప్రయాణం ఉంటుంది. ఇక్కడకు సమీపంలో ఇండోర్ విమానాశ్రయం ఉంది. ఇది రోడ్డు మార్గం ద్వారా మధ్యప్రదేశ్ మిగతా ప్రాంతాలకు కలపబడి ఉండడమే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన గుజరాత్, రాజస్థాన్ లోని వివిధ ప్రాంతాలకు కూడా కలపబడి ఉంది. ఉజ్జైన్, వడోదరా, ఇండోర్ సెంటర్లు ఇక్కడకు సమీపంలో ఉన్నవి.



గ్రాం బర్బాద్‌లో నేషనల్ హైవే 10 పై రైల్వే స్టేషన్ కు 6 కిలోమీటర్ల దూరంలో ఈ ఆశ్రమం ఉంది. భూమి విస్తీర్ణత 14,500 చదరపు అడుగులు కాగా ధ్యానమందిరాన్ని 1200 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు 100 మంది అభ్యాసీలకు సరిపడే విధంగా నిర్మించారు. అంతేకాకుండా ఒక కిచెన్, చక్కగా పరిరక్షణలో ఉన్న ఒక తోట కూడా ఇక్కడ ఉన్నాయి.

నివాసగృహాలకై అభ్యాసీలకు కేటాయించిన ఇండ్ల స్థలాలలో ఈ ఆశ్రమం కూడా ఒక భాగమై ఉన్నది. మిషన్ తరఫున సోదరులు ఉమాశంకర్ బాజ్‌పాయ్ ఈ భూమికి సంబందించిన అన్ని వ్యవహారాలను చేపట్టారు. మాస్టర్ గారి అనుమతితో జూన్ 27, 2012 నుండి ఇక్కడ ధ్యానమందిరంలో సత్సంగాలు నిర్వహించబడుతున్నాయి. ప్రస్తుతం ఇక్కడ అభ్యాసీల సంఖ్య సుమారు అరపై ఐదు.



1993 నుండి ఇక్కడ ఇద్దరు అభ్యాసీలతో మిషన్ ఇక్కడ ప్రారంభమయ్యింది. సమీప సెంటర్‌లు ఇండోర్, ఉజ్జైన్ ల నుండి ప్రిసెప్టర్లు 2004 లో ప్రస్తుత ప్రిసెప్టర్ నియామకం జరిగేవరకూ తమ సహకారాన్ని అందించేవారు. 2005 లో ఆశ్రమానికి స్థలాన్ని ఒక అభ్యాసీ తీసుకోడం జరిగింది. వ్యక్తిగత సిట్టింగ్‌లు, బుధవారం సత్సంగాలు అలానే ఆదివారం సత్సంగాలు, ఉత్సవాలు అన్నీ కూడా ధ్యానమందిర నిర్మాణం జరిగి 2010 లో ఆదివారం సత్సంగం కొత్త ధ్యానమందిరంలో జరిగేవరకూ ఒక అభ్యాసీ ఇంట జరుగుతుండేవి.



కొత్త అభ్యాసీలకు వర్క్‌షాప్‌లు, ఓపెన్ హౌస్‌లు, స్కూళ్ళల్లో ఎస్సే ఈవెంట్లు, ఆధ్యాత్మికాన్వేషకులకు సమాచారాన్నందించే వెల్కం డెస్క్, ఇక్కడ జరిగే కార్యక్రమాలలో భాగాలు. సమీప చిన్న సెంటర్లు కచ్రాడ్, జవోరా, మంద్‌సవ్ర్, నీముచ్ ఖోర్ ( విక్రం సిమెంట్) బన్స్వారా వంటి సెంటర్లకు ఫుల్ డే సండేలకు అలానే మిగతా పూర్తి స్థాయి కార్యక్రమాలకు ఈ సెంటర్ ఆతిధ్యం ఇస్తోంది.



మాస్టర్ గారికి ఆతిధ్యాన్నిచ్చే అదృష్టానికి రత్లాం అభ్యాసీలు అంతగా నోచుకోలేదనే చెప్పాలి, ఆ అవకాశం కోసం వాళ్ళందరూ ఎంతగానో తపన చెందుతున్నారు. అయినప్పటికీ రత్లాం కు 33 కిలోమీటర్ల దూరంలోని రావోటి కు వెళుతూ లాలాజీ మహరాజ్ దారిలో రత్లాం లోని బాబా మురఖ్ఖాన్ ఆశ్రమంలో బస చేశారని ( కంప్లీట్ వర్క్స్ ఆఫ్ రాం చంద్ర, వాల్యూం 2, పేజ్ నెం – 122), ఆ వసతి ప్రస్తుత ఆశ్రమానికి అతి సమీపంలో ఉన్నదనే వాస్తవం పట్ల ఇక్కడి అభ్యాసీలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తుంటారు.

**To download or subscribe to this newsletter, please visit [http://www.sahajmarg.org/newsletter/india](http://www.sahajmarg.org/newsletter/india) For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**

© 2011 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.